NE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 215
ఆదివారం 16 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

నెహ్రూ, ఇందిరలను దాటేసిన మోదీ...

ఎర్రకోట ప్రసంగాల్లో రికార్డ్

దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నలుగురు ప్రధానుల్లో అగ్రస్థానం

13 ప్రసంగాల్లోనే 1177 నిమిషాలు మాట్లాడిన నరేంద్ర మోదీ

నెహ్రూ, ఇందిరాల కన్నా తక్కువ ప్రసంగాలు, కానీ రెట్టింపునకు పైగా సమయం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 15)

భారత స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నలుగురు ప్రధానమంత్రుల్లో, ఎర్రకోట నుంచి అత్యధిక సమయం ప్రసంగించిన నేతగా ఆయన నిలిచారు. ప్రసంగాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, మొత్తం ప్రసంగ సమయం పరంగా మాజీ ప్రధానులందరి కంటే ఆయన ముందంజలో ఉండటం విశేషం.ప్రధాని మోదీ ఇప్పటివరకు 13 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ద్వారా మొత్తం 1,177 నిమిషాలు పాటు ప్రసంగించారు. ఇదే క్రమంలో, 16 ప్రసంగాల్లో ఇందిరా గాంధీ 504 నిమిషాలు, 10 ప్రసంగాల్లో మన్మోహన్ సింగ్ 417 నిమిషాలు, 17 ప్రసంగాల్లో జవహర్‌లాల్ నెహ్రూ 400 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు.

దేశ తొలి ప్రధాని నెహ్రూ, ఇందిరా గాంధీల కంటే మోదీ తక్కువ సార్లు ప్రసంగించినప్పటికీ, వారిద్దరి మొత్తం ప్రసంగ సమయం కంటే రెట్టింపునకు పైగా మాట్లాడారు. మౌలిక సదుపాయాలు, డిజిటల్ కార్యక్రమాలు, మహిళా సాధికారత, యువతకు అవకాశాలు, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యం సాధన వంటి అంశాలపై ప్రభుత్వ విజయాలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు వివరంగా తెలియజేయడానికే ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘ ప్రసంగాలకు ప్రాధాన్యతనిచ్చారు.



దేశ భవితకు విద్యార్థులే రూపశిల్పులు

పంద్రాగస్టు సందేశంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 15)

పరీక్ష పేపర్ల లీకేజీని అరికట్టి, యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం సమగ్ర సంస్కరణలను చేపడుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. వ్యవస్థను పూర్తి పారదర్శకం, సురక్షితం, విశ్వసనీయంగా చేసే దిశగా ఆ చర్యలు ఉంటాయన్నారు. దేశ భవితకు విద్యార్థులే రూపశిల్పులని నొక్కి చెప్పారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. జాతీయ భద్రత విషయంలో ప్రభుత్వం, సమాజం ఏకమైనట్లే విద్యార్థుల వర్తమానాన్ని, భవిష్యత్తును సంరక్షించడానికి ప్రతి ఒక్కరూ సమష్టి కృషితో సహకరించాలన్నారు. నేటి యువత ఉద్యోగాలను వెదకడం కంటే వాటిని సృష్టించే సంస్కృతిని ఎక్కువగా అవలంబిస్తోందని ప్రశంసించారు. ప్రధాన అంతర్జాతీయ సంస్థలు భారతీయ యువత ప్రతిభ, అంకితభావానికి ఆకర్షితులై వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తుండటం ప్రపంచ వేదికపై మన శక్తి సామర్థ్యాలను చాటుతోందన్నారు. 'ఖేలో ఇండియా' వంటి ప్రధాన క్రీడా కార్యక్రమాలు యువజన ▶ 2లో

వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపు

గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం

రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ

వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం









ఏ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు?: ఆరెస్సెస్‌పై ప్రియాంక్ ఖర్గే ఫైర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 15)

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఏ స్వాతంత్ర్య పోరాటంలో మీరు భాగస్వాములయ్యారు?" అని ఆయన ఆరెస్సెస్‌ను సూటిగా ప్రశ్నించారు.స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన 500 మంది కాంగ్రెస్ నేతల పేర్లను తాను వెల్లడించగలనని, అదే రీతిలో ఆరెస్సెస్ నుంచి కనీసం 50 మంది పేర్లనైనా చెప్పగలరా? అని ఖర్గే సవాల్ విసిరారు. ▶ 2లో

మనం అడ్రస్ లేనివాళ్లం కాదు..



మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి" అని ఆయన పునరుద్ఘాటించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ▶ 2లో



భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

భారత్ ప్రగతిని ప్రశంసించిన పుతిన్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్‌కు శుభాకాంక్షలు

భారత్-రష్యా బంధం మరింత బలపడుతుందని వ్యాఖ్య

ఐఎస్ఎస్ నుంచి రష్యా వ్యోమగాముల శుభాకాంక్షలు

భారత్-రష్యా అంతరిక్ష బంధాన్ని గుర్తుచేసిన కికీనా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 15)

భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు.భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతా యనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ▶ 2లో

పీవోకేలో పరిస్థితి బాధాకరం: ఒమర్ అబ్దుల్లా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 15)

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు గురించి స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఈ ప్రత్యేక హోదాను కేంద్రం రద్దు చేయకపోయి ఉంటే.. జమ్మూకశ్మీర్‌లో విలీనం అయ్యేందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు తిరుగుబాటు చేసేవారని అన్నారు. "1947లో పాకిస్థానీ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా కశ్మీర్ ప్రజలు పోరాడారు. ఇప్పుడు సరిహద్దుల్లో పరిస్థితులను చూసినప్పుడు.. మన పూర్వీకులు చెప్పిన మాట నిజమని అర్థమవుతోంది. 'దాడికి దిగాలనుకునేవారికి హెచ్చరిక.. మీకు బుద్ధి చెప్పేందుకు కశ్మీరీలం అయిన మేం సిద్ధంగా ఉన్నాం' అని వారు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ప్రజల పరిస్థితి చూస్తుంటే.. ▶ 2లో

వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది



కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్

ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య ▶ 2లో

మొదటిపేజీ తరువాయి

ఏ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు?

ఆరెస్సెస్‌పై ప్రియాంక్ ఖర్గే ఫైర్

దేశ విభజన అనంతరం చోటుచేసుకున్న మత ఘర్షణలకు ఆరెస్సెస్ కారణమని ఆయన ఆరోపించారు. ఆరెస్సెస్ రిజిస్ట్రేషన్ లేని సంస్థ అయినందున, దానిని నిషేధించడం సాధ్యం కాదని కూడా ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ ప్రాంగణాలు, బహిరంగ ప్రదేశాల వినియోగాన్ని నియంత్రించేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన బిల్లు నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే ప్రభుత్వ పాఠశాలలు, పార్కులలో నిర్వహించే ఆరెస్సెస్ శాఖలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ఈ బిల్లు ఏ ఒక్క సంస్థను లక్ష్యంగా చేసుకున్నది కాదని, సుప్రీంకోర్టు, హైకోర్టుల ఆదేశాలకు చట్టబద్ధత కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. “మీ కార్యకలాపాలను మీ నివాసాల్లోనో లేదా కార్యాలయ ప్రాంగణాల్లోనో నిర్వహించుకోండి” అని ఆయన సూచించారు. ఇదే క్రమంలో బీజేపీకి ‘ప్రియాంక్-ఫోబియా’ పట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు.ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ నేత బీఎల్ సంతోష్ ఘాటుగా స్పందించారు. లక్షలాది మంది నమ్మకంతోనే ఆరెస్సెస్ పనిచేస్తోందని, దానికి రిజిస్ట్రేషన్ అవసరం లేదని అన్నారు. దేశ విభజన సమయంలో హిందువులకు ఆరెస్సెస్ అండగా నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేవలం ఉప్పు సత్యాగ్రహం, చరఖాతోనే కాకుండా లక్షలాది మంది యువకులు, విప్లవకారుల త్యాగఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన పేర్కొన్నారు.

దేశ భవితకు విద్యార్థులే రూపశిల్పులు

వికాసానికి, జాతి నిర్మాణానికి కీలక సాధనాలుగా రాష్ట్రపతి పేర్కొన్నారు. భారత అంతర్జాతీయ సంబంధాలకు ‘వసుధైవ కుటుంబకం’ అనే మన ఆదర్శమే పునాదిగా ఉన్నట్లు తెలిపారు. “దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్” అన్న తెలుగు కవి గురజాడ అప్పారావు మాటలను గుర్తుచేసుకున్న రాష్ట్రపతి 2047 నాటికి దేశ సంపూర్ణ ప్రగతికి పౌరులందరూ తోడ్పడాలని కోరారు.

ఉగ్రవాద నెట్‌వర్కులకు ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో సింధు జలాల ఒప్పందం రద్దును దేశ ప్రయోజనాల దృష్ట్యా ఒక నిర్ణయాత్మక చర్యగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభివర్ణించారు. ఎక్కడ దాక్కొన్నా ఉగ్రవాద పరిణామాలను ఎదుర్కొనక తప్పదని ఉగ్రమూకలకు, వారి మద్దతుదారులకు ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టి సందేశం పంపిన భారత సాయుధ దళాల శౌర్య పరాక్రమాలు సాటిలేనివని ప్రశంసించారు. “ఇటీవల జులై 26న మనం కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించుకున్నాం. అంతకుమునుపు మే 7న ‘ఆపరేషన్ సిందూర్’ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భాన్ని జరుపుకొన్నాం. ఉగ్రవాదంపై చేపట్టిన ఈ చారిత్రక ప్రతిచర్యలు భారత సాయుధ దళాల సామర్థ్యాన్ని నిరూపించాయి” అన్నారు. దేశ అంతర్గత భద్రత గురించి రాష్ట్రపతి మాట్లాడుతూ.. నక్సలిజం నిర్మూలనను దశాబ్దాల పోరాటం తర్వాత సాధించిన అద్భుత విజయమన్నారు.

ప్రధాన ఆర్థికవ్యవస్థగా భారత్

ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా భారత్ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. భారత వృద్ధి రేటు ప్రపంచ సగటుకన్నా రెట్టింపు కంటే ఎక్కువగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, అస్థిరతలు ఇతర దేశాలన్నిటిపై ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ‘ఆత్మనిర్భర్ భారత్ అభియాన్’ వంటి చొరవలు దేశ ఆర్థిక పురోగతి, జాతీయ భద్రతలకు పునాదులను బలోపేతం చేస్తున్నాయన్నారు.

ప్రసంగానికి ముందు.. తర్వాత పూర్తిగా ‘వందేమాతరం’ ఆలాపన

భారత 80వ స్వాతంత్ర్యదిన వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ఈ ప్రసంగానికి ముందు, ముగిసిన తర్వాత దేశ చరిత్రలో తొలిసారిగా.. పూర్తి వందేమాతరాన్ని ఆలపించారు. ఆ తర్వాత యథావిధిగా జాతీయ గీతాలాపన కొనసాగింది.

భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

స్పష్టం చేశారు.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆండ్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్-రష్యా అంతరిక్ష సహకారాన్ని వారు గుర్తుచేశారు. 1975లో ఆర్యభట ఉపగ్రహ ప్రయోగంతో మొదలైన సహకారం 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షయాత్రతో మరింత బలపడిందని కికీనా చెప్పారు. ప్రస్తుతం గగన్‌యాన్ కోసం భారత వ్యోమగాములకు రష్యాలో శిక్షణ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్, రష్యా స్నేహం చిరకాలం కొనసాగాలని ఫెద్యాయెవ్ ఆకాంక్షించారు.

పీవోకేలో పరిస్థితి బాధాకరం: ఒమర్ అబ్దుల్లా

బాధగా ఉంది. రాష్ట్ర హోదా, ప్రత్యేక హోదా రద్దు చేయకపోయి ఉంటే.. తమను తిరిగి జమ్మూకశ్మీర్‌లో విలీనం చేయమని పీఓకే ప్రజలు తిరుగుబాటు చేసేవారని నేను భావిస్తున్నాను. వారికోసం మనం అసెంబ్లీలో సీట్లు ఖాళీగా ఉంచుతున్నాం. ఏదో ఒకరోజు ఆ సీట్లు నిండుతాయన్న ఆశతో ఉన్నాం” అని అబ్దుల్లా అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించేవరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.భాజపా ఈ వ్యాఖ్యలను ఖండించింది. “ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయన రాజకీయాలు చేస్తున్నారు. భవిష్యత్ ప్రణాళికలు మాట్లాడాల్సిన ఈ వేదికను ఆయన రాజకీయాలకు వాడుకున్నారు” అంటూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు సునీల్ శర్మ దుయ్యబట్టారు.

వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన ‘వికసిత్ భారత్’ సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు.అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనం అడ్రస్ లేనివాళ్లం కాదు..

ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం

విద్యా వ్యవస్థలో తాము చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని గర్వంగా ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్లు, డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా చేశామని, పాఠ్యపుస్తకాలపై కానీ, పాఠశాలల వద్ద కానీ ఎక్కడా ముఖ్యమంత్రి లేదా తన ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు ఇచ్చామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం

లక్షలాది మంది త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని లోకేశ్ అన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను ఎగురవేయడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. తన తాత, స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద ఉన్న జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం అరుదైన గౌరవమని తన వ్యక్తిగత ఆనందాన్ని పంచుకున్నారు. విజయవాడ నగరం విద్య, కళలకు నిజమైన రాజధాని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 15)

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు ముప్పన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

“భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే ‘అనే నేను...’ సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం” అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

గత పాలన విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. “గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం” అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు.

పెట్టుబడుల వెల్లువ, ఉద్యోగాల కల్పన

పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. “ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. తద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. 36 రోజుల్లోనే ఆమ్మా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను నిరూపించాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుంది. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం” అని సీఎం పేర్కొన్నారు.

వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట

‘అన్నదాత సుఖీభవ’ కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని, వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. “లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ యూనివర్సిటీకి శ్రీకారం చుడతాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నాం. గత 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టులపై రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ఫేజ్-1ను త్వరలో ప్రారంభిస్తున్నాం. వంశధార-నాగావళి అనుసంధానం 73 శాతం పూర్తయింది. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం” అని హామీ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని సీఎం వివరించారు. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామన్నారు. మహిళా సాధికారతకు ‘స్వయం బ్రాండ్’, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నకిలీ మద్యంపై ఉక్కుపాదం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించామని, ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని స్పష్టం చేశారు. ‘ఈగల్ టాస్క్ ఫోర్స్’ ద్వారా గంజాయి, డ్రగ్స్‌ను అణిచివేస్తున్నామని తెలిపారు.

ఈ వేడుకల్లో భాగంగా ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి పతకాలను ప్రదానం చేశారు.



జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు జిల్లా కోర్టు ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. సత్యానంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, కోర్టు సిబ్బంది మరియు న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనలో ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను పరిరక్షిస్తూ, న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగే విధంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు సత్వర, సమర్థవంతమైన న్యాయం అందించడంలో న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. న్యాయ సేవలను అవసరమైన ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చావలి రమేష్ బాబు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఐక్యత, రాజ్యాంగ విలువలను ప్రతిబింబించేలా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)





మండలంలోని కుంచేపల్లి సచివాలయం, ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, టిడిపి పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ జాతీయ జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ సాయి హై స్కూల్ నందు ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శ్రీ సాయి హై స్కూల్, ఉలవపాడులో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే పాటలు, నృత్యాలు, ప్రసంగాలు, నాటికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. మోనికా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ నిర్మాణంలో వారి పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ కెవి శేషమ్మ మాట్లాడుతూ స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం మరియు నైతిక విలువలతో ఎదిగి దేశానికి మంచి పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు.

స్ప్రింగ్‌బోర్డ్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)

గిద్దలూరులోని స్ప్రింగ్‌బోర్డ్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని జాతీయ పతాకాలు, త్రివర్ణాలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ భావాన్ని చాటుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్, డాక్టర్ జె.వి. నారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగా లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోకుండా, దేశం పట్ల బాధ్యత కలిగిన మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకోవాలన్నారు. పాఠశాల డైరెక్టర్ మణి చైతన్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే కేవలం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ పతాకాన్ని ఎగురవేయడం మాత్రమే కాదని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావడమే నిజమైన దేశభక్తి అని తెలిపారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 15)

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను 2026-27 విద్యా సంవత్సరానికి భర్తీ చేయనున్నట్లు ఎంఈవో తెలిపారు. జి.మేకపాడు, కొత్తపాలెం, నాగిరెడ్డిపాలెం, సుంకిరెడ్డిపాలెం, మాలేపాడు పాఠశాలల్లో ఎస్‌జీటీ పోస్టులు, ముప్పాళ్ల, పొన్నలూరు, ఇప్పగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వివిధ సబ్జెక్టుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 19లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపికైన వారికి పోస్టును బట్టి నెలకు రూ.10 వేల నుంచి రూ.12,500 వరకు గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
16.08.26 ఆదివారం

అత్యంత వైభవంగా మార్కాపురం జిల్లా

తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

గత రెండేళ్ల సంక్షేమ, అభివృద్ధి ఫలాలను వివరించిన కలెక్టర్

ముఖ్య అతిథులుగా హాజరైన జెసి పి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు కందుల, ఉగ్ర



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 15)

మార్కాపురం పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కాలేజి గ్రౌండ్ నందు శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, సమాజంలో దేశభక్తి ఉప్పొంగేలా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు మరియు దేశ సరిహద్దుల్లో సేవలు అందిస్తున్న సైనికులకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. పౌరులను ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇస్తూ, గత రెండు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు మరియు సాధించిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. పేదరికాన్ని తరిమికొట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, మౌలిక వసతుల కల్పన రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెలిపారు. 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక ఘట్టాన్ని స్మరిస్తూ 'హర్ ఘర్ తిరంగా' స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని, వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల ద్వారా ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని వివరించారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా జిల్లాలో 1.47 లక్షల మందికి పింఛన్లు అందజేస్తుండగా, దీపం 2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. తాగు, సాగునీటి ఎద్దడిని తీర్చేందుకు వెలిగొండ ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని, 'జలధార-జల తోరణం' ద్వారా 97.85 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి రాయితీ విత్తనాలు, ఉచిత మట్టి పరీక్షలు, బిందు సేద్యం, పశుసంవర్ధకంలో మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని వివరించారు. పరిపాలన, విద్య, వైద్యం, శాంతిభద్రతల నిర్వహణలో జిల్లా గణనీయమైన ప్రగతి సాధిస్తోందని కలెక్టర్ వెల్లడించారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ 52 వేల మందికి పైగా మహిళలను 'లక్ష్‌పతి దీదీ'లుగా తీర్చిదిద్దామని, యువతకు స్కిల్ హబ్‌ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 'మన బడి-మన భవిష్యత్తు' ద్వారా పాఠశాలల ఆధునీకరణతో పదో తరగతి ఫలితాల్లో 91.09 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్యసేవ, ఉచిత వైద్య శిబిరాలు, ▶మిగతా 4లో

వెట్టిచాకిరి కూలీల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం కృషి

కలెక్టర్ పి రాజాబాబు

వెట్టిచాకిరితో నష్టపోయిన కూలీల మధ్య వేడుకలు జరుపుకున్న కలెక్టర్


వారి పిల్లలతో కేక్ కట్ చేయించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు

జిల్లా కలెక్టర్ రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి రాకతో అనందోత్సాహాలుతో నిండిన కూలీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

వెట్టి చాకిరి అనేది నేరమైనది, దానిని ప్రోత్సహించిన వారి పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రాజబాబు అన్నారు. శనివారం అల్లూరు గ్రామంలో పర్యటించి వెట్టి చాకిరి బాధితులను పరామర్శించి వారి సార్థకబాధకాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్టి చాకరి గురైన వారికి ప్రభుత్వం. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండదండగా ఉంటుందన్నారు. వారి పిల్లలకు స్కూలుకు పంపడం, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు బ్యాంక్ అకౌంట్ తెరిపించడం వంటివి మంజూరు తదిత కార్యక్రమాలు చేపట్టడం ▶మిగతా 4లో




కలెక్టరేట్లో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 15)

మార్కాపురం జిల్లా కలెక్టరేట్లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టరేట్‌లో త్రాగునీటి సౌకర్యార్థం యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారులు ఈ ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం ఎంతో ▶మిగతా 4లో

పేదలకు మంచి చేయాలన్నదే చంద్రబాబు తపన

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం మీ కళ్ళముందే కనిపిస్తోంది నిధులు తేవడంలో ఎమ్మెల్యే ఇంటూరి తర్వాతే ఎవరైనా పెదపట్టపుపాలెంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే ఇంటూరి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా తీర్పు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

పేదలకు మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తపన అని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపట్టపుపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభోత్సవం చేశారు. గ్రామ సమీపంలోని బకింగ్ హామ్ కాలువ పై 20 లక్షల రూపాయల సొంత నిధులతో ఎంపీ వేమిరెడ్డి బ్రిడ్జి నిర్మించారు. అలాగే 20.5 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం జరగగా, రెండింటిని నేతలిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊరంతా ఒక్కటై, అభిమాన నేతలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ పెదపట్టపుపాలెం అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం. గ్రామ పెద్దలు అడిగిన వెంటనే 20 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించాను. ఈ రోజు బ్రిడ్జిని చూస్తుంటే, స్థానికులకు ఎంతో మేలు చేశానన్న సంతోషం ఎక్కువగా కలుగుతోంది. ఎంపీ లాండ్స్ ▶4లో

ప్రకాశం ప్రగతే లక్ష్యం

రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డాలో శ్రీ బాల వీరాంజనేయస్వామి

పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బి ఎన్ విజయ్‌కుమార్

గౌరవవందనం స్వీకరించిన కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆకట్టుకున్న శకటాలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 15)

ప్రకాశం ప్రగతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏకైక లక్ష్యమని రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో వికసిత భారత్, స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన 80 వ స్వాతంత్ర్యదిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుతో కలిసి ప్రత్యేక వాహనంలో ప్రయాణించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. రాష్ట్రాన్ని 2047 నాటికి సుమారు రూ.200 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటం, ప్రతి ఒక్కరి తలసరి ఆదాయాన్ని సుమారు రూ.36 లక్షలకు పెంచటం, ఏటా 15 శాతానికి పైగా ▶4లో

కొటాలపల్లిలో ఎగరని జాతీయ జండా


స్వర్ణ గ్రామం అధికారుల నిర్లక్ష్యమేనా

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 15)

దేశ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఊరూ, వాడా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. జాతీయ జండాకు గౌరవవందనం చేశారు. కానీ మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలం కొటాలపల్లి స్వర్ణ గ్రామ కార్యాలయంలో జాతీయ జండా ఎగురవేయలేదు. భారతదేశమంతా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటుండగా స్వర్ణ గ్రామ సిబ్బంది మాత్రం తమకు పట్టదన్నట్లుగా వ్యవహరించారు. దేశవ్యాప్తంగా ముందస్తు స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్న సందర్భాలున్నాయి. కానీ కొటాలపల్లి స్వర్ణ గ్రామ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆదేశించినా స్వర్ణ గ్రామ సిబ్బందికి చెవికెక్కకపోవడం గమనార్హం. జాతీయ జండా ఎగురవేయని విషయాన్ని స్వర్ణ గ్రామ పరిధిలోని పలువురు శనివారం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతకు ఫిర్యాదు చేశారు. దాంతో కలెక్టర్ మండల స్థాయి అధికారులను జండా వందనం జరగని విషయం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారించిన తహశీల్దార్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓలు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు సమాచారం. స్వర్ణ గ్రామ కార్యాలయంలో జండా వందనం జరగపోవడం పట్ల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వెలుగు ప్రతినిధి ప్రశ్నించగా తాను తీవ్ర అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందన్నారు. మిగతా స్వర్ణ గ్రామ సిబ్బంది జాతీయ జండా ఎందుకు ఎగురవేయలేదో తనకు తెలియదన్నారు.



అత్యంత వైభవంగా మార్కాపురం జిల్లా తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





గృహనిర్మాణాలు, శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ, 'శక్తి టీమ్‌ల' ద్వారా మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార శకటాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు ఆకట్టుకోగా, ముఖ్య అతిథులు, అధికారులు ఆసక్తిగా వీక్షించి విద్యార్థులను అభినందించారు. విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు ఉద్యోగులకు, అధికారులకు కలెక్టర్ చేతుల మీదుగా "ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు" అందజేశారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు వెంకట శివరామిరెడ్డి, అజయ్ కుమార్, ఇతర నాయకులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.






కలెక్టరేట్లో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



సంతోషదాయకమన్నారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎం వెంకట శివరామిరెడ్డి, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సురేష్ బాబు, లీడ్ బ్యాంకు మేనేజర్ షాహీర్, యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ దయాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వెట్టిచాకిరి కూలీల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం కృషి కలెక్టర్ పి రాజాబాబు




జరుగుతుందన్నారు. వారి పిల్లలు మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం దానికి ప్రోత్సాహకం కూడా అందిస్తుంది అన్నారు. గతం తాలూకు అవచనీయ సంఘటనలు మరిచి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఆత్మగౌరవం ఎంతో అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ముందుకు సాగడానికి ఎలా ఎదగాలి అనే దానిపై దృష్టి సారించాలి అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వారితో పాటుగా ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి గారు చాలా మానవతా దృష్టితో ఉన్న మనిషిని మరియు మంచి హృదయం గల మనిషిని ఆయన కొనియాడారు. వేడుకలను వెట్టి చాకిరీ కూలీలతో పంచుకోవాలని ఆమె ఆశయం గొప్పదని నేను కూడా పాలు పంచుకోవడం జరిగింది అన్నారు. జిల్లాలో వెట్టిచాకిరిని ప్రోత్సహించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా వారికి మిఠాయి ప్యాకెట్స్‌తో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు,మండల రెవెన్యూ అధికారి రామానాయుడు, జిల్లా లేబర్ ఆఫీసర్ గౌస్ బాషా ఇతరులు పాల్గొన్నారు.

ప్రకాశం ప్రగతే లక్ష్యం





వృద్ధిరేటు సాధించడం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఈ దిశగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా తన ప్రసంగంలో మంత్రి వివరించారు. ఈ వేడుకలలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బి ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ పి వి రమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు, కరువది వెంకటేశ్వర్లు, గంగవరపు వందనం, ఆదిపూడి వెంకటసుబ్బారావు, గొల్లపూడి వీరాస్వామి కుటుంబ సభ్యులను మంత్రి, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్వయంగా వారి సీట్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు.



ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు

వ్యవసాయ, దాని అనుబంధ విభాగాలు, పంచాయతీ, డీ.ఆర్.డీ.ఏ, డ్వామా, మెడికల్, ఎక్సైజ్ – ప్రొహిబిషన్, సాంఘిక సంక్షేమం, విద్య, ఏపీఎస్ఆర్టీసీ, గనులు – భూగర్భ వనరుల శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న పథకాలను తెలియజేసేలా ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్, మెప్మా, విద్యాశాఖ, మత్స్యశాఖ, స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డు శాఖ, ఇరిగేషన్, పరిశ్రమలు, అటవీ, కార్మిక, వ్యవసాయ, ప్రకృతి సేద్యం, పశుసంవర్ధకం శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను కూడా మంత్రి, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆసక్తిగా వీక్షించారు. రైస్ ఇంజనీరింగ్ కాలేజ్, డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, భాష్యం ఉన్నత పాఠశాల, సూర్య నికేతన్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు దేశభక్తిని చాటేలా ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షించాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించడంలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసే విధానాన్ని తెలిపేలా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది.

విజేతలు వీరే... శకటాల రూపకల్పన, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో ప్రతిభ చూపినవారికి మంత్రి స్వామి జ్ఞాపికలను అందించారు. శకటాలలో మెడికల్, డ్వామా, వ్యవసాయ – దాని అను బంధం శాఖలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. డిఆర్డిఏ కు కన్సోలేషన్ బహుమతి లభించింది. స్టాల్స్‌లో స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డు సచివాలయ, కార్మిక, పశు సంవర్ధక శాఖలు మొదటి మూడు స్థానాలలో నిలిచి బహుమతులు పొందాయి. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన వారిలో డ్రీమ్స్ హై స్కూల్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, శ్రీ సూర్య విద్యా నికేతన్ లకు తొలి మూడు బహుమతులు వచ్చాయి. భాష్యం స్కూల్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి దక్కింది. రహదారి భద్రతపై అవగాహన కల్పించిన వివిధ శాఖల సిబ్బందితో కూడిన బృందానికి కూడా ప్రత్యేక బహుమతిని మంత్రి ప్రదానం చేశారు.

ప్రతిభకు పట్టం : విధుల నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేస్తూ ప్రతిభను చూపిన అధికారులకు, సిబ్బందికి, విశిష్ట సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు కలిపి మొత్తం 680 మందికి ప్రతిభ పురస్కారాలను ఈ వేడుకలలో మంత్రి ప్రధానం చేశారు.

రూ.358.58 కోట్ల చెక్కులు పంపిణీ : డిఆర్డిఏ సభ్యులకు రూ.325.70 కోట్లు, మెప్మా సభ్యులకు రూ.32.72 కోట్ల రుణాలను, ఏపీఎంఐపి పథకంలో లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువైన బ్యాంకు చెక్కులను మంత్రి అందించారు.

కలెక్టరేట్లో... దీనికి ముందుగా ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ సమగ్ర అభివృద్ధిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం తన క్యాంపు కార్యాలయం, హైదర్ క్లబ్, మున్సిపల్ కార్యాలయంలో కూడా జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు మంచి చేయాలన్నదే చంద్రబాబు తపన





ద్వారా నియోజకవర్గానికి 1.35 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయడానికి రోజుకు 20 గంటలు కష్టపడుతున్నారు. అమరావతి నిర్మాణం గురించి ప్రపంచ స్థాయిలో చర్చ జరుగుతోంది. రాబోయే మూడేళ్లలో మనకు ఇంకా మంచి రోజులు రాబోతున్నాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిస్వార్థమైన ప్రజా సేవకుడు. పట్టుదలతో ముఖ్యమంత్రిని మంత్రులను ఒప్పించి నిధులు తీసుకురావడంలో దిట్ట అని ప్రశంసించారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే కావడం మీ అదృష్టం అని అన్నారు. రెండేళ్ల నుంచి చూస్తున్నాను... అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం మీ కళ్ళముందు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరంతా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి దాతృత్వం, మంచి మనసు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

నియోజకవర్గంలో ఎంతోమంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు ఇచ్చారు. అనేక గ్రామాలలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారు. కృష్ణాపురం వద్ద బ్రిడ్జికి 40 లక్షలు మంజూరు చేశారు. ఏది అడిగినా కాదనకుండా సహాయం చేసే మంచి మనసున్న వ్యక్తి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వంలో పెద్దపట్టపుపాలెం గ్రామం బాగా అభివృద్ధి చెందింది. పల్లె పండుగ ద్వారా 60 లక్షలతో సిసి రోడ్లు వేయించాం. 38 లక్షల పంచాయతీ, మండల పరిషత్ నిధులతో 17 పనులు చేపట్టడం జరిగింది. చెరువుకు నీరు వచ్చే ఎలికేరు కాలువను అభివృద్ధి చేశామన్నారు. సంక్షేమం విషయానికి వస్తే... మత్స్యకార భరోసా ద్వారా 884 మందికి 1.8 కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా 437 మందికి 87.5 లక్షలు, ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా 15 మంది, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా 25 మందికి 20 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. ఈ మంచి పనులన్నీ ప్రజలు గుర్తుంచుకోవాలని, రాబోయే ఎందుకల్లో 12 పంచాయతీలను గెలుచుకునేలా కష్టపడాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తూపిలి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల వాసు, స్థానిక నాయకులు ప్రళయకావేరి రామమూర్తి, ఊటుకూరి రాంబాబు, పుల్లా వెంకట్ రెడ్డి, వెయ్యాల అశోక్, గ్రామ కాపులు, పెద్దలు పాల్గొన్నారు.

మార్కాపురం పురపాలక సంఘంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు










(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 15)
మార్కాపురం పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమైన పండుగ. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజం, రాష్ట్రం, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలోని యువత, రైతులు, ప్రజలు ఎల్లప్పుడూ ఇలాంటి పండుగ వాతావరణంలో ఆనందంగా ఉండేలా, మన ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా కృషి చేస్తాను" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం, రైతుల సంక్షేమానికి తోడ్పాటు అందించడం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా మార్కాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. స్వాతంత్ర్య వేడుకలు కేవలం ఒకరోజు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, దేశం పట్ల బాధ్యతను గుర్తుచేసే స్ఫూర్తిదాయకమైన సందర్భంగా ప్రతి ఒక్కరూ భావించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, పురపాలక సంఘ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, యువత, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 15)
బేస్తవారిపేట మండల విశ్రాంత ఉద్యోగ సంఘ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణగావించారు. కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగ సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ కెసిహెచ్ వెంకట రామయ్య, ట్రెజరర్ నందిరెడ్డి, మాజీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బివి సుబ్బారావు, చెక్క మాధవ కృష్ణారావు, మండల ఎంపీటీసీలు, విశ్రాంత ఉద్యోగులు 50 మంది వరకు హాజరయ్యారు. కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనను విశ్రాంత ఉద్యోగుల సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులైన కెవి చెన్నయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)
మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ ఎంపీడీవో బి సురేష్ బాబు విచ్చేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షతో మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఎంపీటీసీ దార్ల ఎలమందమ్మ, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పాల్గొన్న ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బి ఎన్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బి ఎన్ విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు. వందేమాతర గీతం, జనగణమ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో కూడా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు మదన్, ఏఎంసి చైర్మన్ రాచగర్ల వెంకటరావు, మాజీ మేయర్ గంగాడ సుజాత, సింగరాజు రాంబాబు, పప్పు శ్రీనివాసరావు, బొడ్డపాటి వెంకట్, గుంటూరు రాంబాబు, కూరపాటి కాశీ రావు, గోగినేని రామారావు, గడ్డం ఆదినారాయణ, యాలటూరి రవి, గుర్రాల రాజ్ విమల్, తూము సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్‌లు, మహిళ నాయకురాలు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 15)



80వ స్వాతంత్రదినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఎనిమిది మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారు రూ.22,500 నగదు బహుమతులను ఇటీవల అందజేయడం జరిగింది. అలాగే పదవ తరగతి గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులైన దోగిపర్తి మల్లికార్జునరావు రూ.3,000లు నగదు బహుమతిగా అందజేశారు. అలాగే గణిత ఉపాధ్యాయుడు ఎస్‌కే యూసుఫ్ తెలుగులో ప్రతిభ కనబరిచిన కె దివ్య, బివి శివాజీ ఇరువురికి కలిపి రూ.3,000ల నగదు బహుమతిగా అందజేశారు. మరొక దాత రిటైర్డ్ తహసిల్దార్ మాదాల మల్లికార్జునరావు ఆంగ్లంలో ప్రతిభ చూపిన విద్యార్థికి రూ.2,000 నగదు బహుమతిని అందజేశారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎన్ నాగేశ్వరరావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వెన్నా రాజారాంరెడ్డి, వైస్ చైర్మన్ కొండెబోయిన దుర్గాభవాని, కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్నేటికోట నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)
మండలంలోని మన్నెటికోట గ్రామపంచాయతీ నందు శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అమృత సరోవర్ కుంట నందు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ మాట్లాడుతూ 2047 సంవత్సరాని కల్లా భారతదేశం వికసిత్ భారత్‌గా అభివృద్ధి చెందాలని అదేవిధంగా స్వర్ణ ఆంధ్ర రాష్ట్రంగా అభివృద్ధి చెందాలని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కలలుకన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ చిన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పున్నయ్య, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పదిలో మెరిసిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహలు అందజేత

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 15)
చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మరియదాస్ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కుర్రి రామ సుబ్బారావు మరియు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మొదటగా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దాతలు పర్వత రెడ్డి లక్ష్మయ్యగారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పర్వత రెడ్డి నరేంద్ర పదవ తరగతిలో ఫస్ట్ ర్యాంకు, సెకండ్ ర్యాంక్ సంపాదించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000లు చొప్పున, ఏడు గుండ్ల నాగేశ్వరావు పదవతరగతి ఫస్ట్ వచ్చిన విద్యార్థికి రూ.5,000, ద్వితీయ ర్యాంక్ పొందిన వారికి రూ.2,000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగినది. ఈ పాఠశాలలో 1975-85 మధ్యలో ఉపాధ్యా యునిగా పనిచేసిన బాలగంగాధర్ రావు మాస్టర్ గారు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఎస్ఎస్సిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10,000 రూపాయలు చొప్పున ఇవ్వటం జరిగినది. ఇదే సమయంలో వలివేటి శ్రీహరి బాబు (యూఎస్ఏ) తరపున వాళ్ళ బ్రదర్ అప్పారావు ,శివ ఆరు నుండి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు మొదటి , రెండో ర్యాంకు సంపాదించిన వారికి నగదు బహుమతి ఇవ్వటం జరిగింది. పదో తరగతి హిందీలో ఎక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థికి రూ.3,000 నగదు బహుమతి మేరీ హిందీ పండిట్ అందించడం జరిగినది.తదనంతరం పాఠశాలలో స్పోర్ట్స్ లో క్విజ్‌లో బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు కవాతు మరియు స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కూడా ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ ,విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి శ్రీరామచంద్రమూర్తి రెడ్డి పాల్గొనడం జరిగినది.తదనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డి ,పాఠశాల సెక్రటరీ కుమార్ ,శ్రీలక్ష్మి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మరియు పూర్వ ఎన్సిసి ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక మండలాధ్యక్షులు ఎస్ నరసింహారావు, ఎన్సిసి ఉపాధ్యాయులు సుబ్బారావు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు కోటిరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గన్నారు.







నవభారత నిర్మాణం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమం అవసరం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
దేశ ప్రజలు కలలుగన్న లౌకిక, ఆర్థిక, సామాజిక న్యాయంతో కూడిన నవభారత నిర్మాణం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయ పరిరక్షణకు ఉద్యమించాలని అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌కె మాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటాన్ని స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలు రెండు దశాబ్దాల పాటు సాగించిన పోరాటం అనేక త్యాగాలతో కూడుకున్నదన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో అనేక కీలక మార్పులు తీసుకురావడం ద్వారా దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. అలీన విదేశాంగ విధానాన్ని అనుసరించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం గౌరవాన్ని చాటుకుందన్నారు. అయితే ప్రస్తుత పాలకుల విధానాల వల్ల ఆ పరిస్థితులు దెబ్బతింటున్నాయని విమర్శించారు. దేశ సహజ, ఆర్థిక వనరులను వినియోగించుకుంటూ గుత్త పెట్టుబడిదారులు మరింత బలపడుతున్నారని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలు దేశ సంపదను కేంద్రీకరిస్తున్నాయని, వాటి ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు సాగుతున్నాయని విమర్శించారు. అమెరికా ప్రయోజనాలకు అనుకూలంగా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం ప్రతిష్ట దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ఎలాంటి పాత్ర లేని బిజెపి, దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ నేడు దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మాబు విమర్శించారు.

సామాజిక న్యాయం కోసం పోరాడాలి

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ భారత జాతిని ఐక్యంగా ఉంచేందుకు రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, అయితే పాలకుల విధానాల వల్ల లౌకికవాదానికి తీవ్ర విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హిందుత్వ అజెండాను ముందుకు తెస్తూ మతం, దేవుడు పేరుతో ప్రజలు, జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మతం, దేవుడు పేరుతో ప్రజలను విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో టిడిపి--జనసేన కూటమి 'సనాతన ధర్మం'కు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, దేశ సంపదలో అత్యధిక భాగం కొద్దిమంది కోటీశ్వరుల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని కొండారెడ్డి అన్నారు. సంపద కేంద్రీకరణతో సామాజిక అంతరాలు పెరిగి సామాజిక న్యాయానికి విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లౌకికవాదాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించేందుకు ప్రజలు ఐక్యంగా మరో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. లౌకిక, ఆర్థిక, సామాజిక సమానత్వంతో కూడిన సౌభ్రాతృత్వ సమాజ నిర్మాణమే నిజమైన స్వాతంత్ర్య లక్ష్యమని, ఆ దిశగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసి సోషలిజం సాధనకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ జెండా స్టిక్కర్ల పంపిణీతో స్వాతంత్ర్య వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నేతాజీ ఫ్రెండ్స్ క్లబ్ ఒంగోలు ఆధ్వర్యంలో శనివారం గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు మూడు రంగుల జాతీయ జెండా స్టిక్కర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పచ్చిపులుసు వెంకట శ్రీనివాసులు, గుర్రం కృష్ణ, మాజీ కౌన్సిలర్ కోడూరి కిషోర్, సోము సుబ్బారావు, కే. సత్యనారాయణ, ఎం. కమల్, శ్రీహరి, పి. శ్రీనివాసులు, డి. వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)
గిద్దలూరులోని మదరసా ఇస్లామియా అరబియా దారుల్ ఉలూమ్ నిస్వాన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించి, జాతీయ సమైక్యతను చాటిచెప్పారు. కులమతాలకు అతీతంగా భారతీయులం ఒక్కటే అనే సందేశాన్ని ర్యాలీ ద్వారా చాటుతూ విద్యార్థినులు దేశభక్తిని చాటారు. జాతీయ జెండాను గౌరవిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
ఒంగోలులోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎస్‌కె న్యామతుల్లా బాషా, ఎండీ డాక్టర్ తహూరా, డైరెక్టర్ ఆఖిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్‌కె న్యామతుల్లా బాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎండీ డాక్టర్ తహూరా మాట్లాడుతూ యువత కంప్యూటర్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డైరెక్టర్ ఆఖిల్ మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో 50 మంది విద్యార్థులకు ఉచిత జాబ్ ఓరియెంటెడ్ కంప్యూటర్ కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీలోపు బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఉచిత శిక్షణతో మెరుగైన నైపుణ్యాలు సాధించి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌చే ప్రశంసా పత్రం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)
మార్కాపురం పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాలలో నిర్వహించిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు రకాలుగా 3 దశాబ్దాల నుండి స్వచ్ఛందంగా సేవలు చేస్తున్నందుకు సామాజిక సేవలో ఉన్నవారికి మార్కాపురం కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా, డిఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్, ఆర్డీవోలు వెంకట శివరామిరెడ్డి, అజయ్ కుమార్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతులు మీదుగా ఉత్తమ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ గా బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రశంసా పత్రం అందుకున్నారు. అనంతరం బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సేవలు చేస్తున్న సందర్భంగా వేరువేరు స్వచ్ఛంద సేవా సంస్థల దగ్గర అవార్డ్స్ తీసుకున్న రెండు గౌరవ డాక్టరేట్స్ పొందిన దాని కంటే మార్కాపురం జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల చేతులమీదుగా తీసుకోవడం చాలా ఆనందాన్నిచ్చిందన్నారు. జిల్లా అధికారులందరికీ నాకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు.

స్ఫూర్తివంతమైన పోలీస్ సేవలకు అత్యుత్తమ గుర్తింపు జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా 'ఉత్తమ సీఐ'గా రామకోటయ్యకు ప్రశంసా పత్రం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)
శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన ప్రతిభ, ప్రజలకు అందించిన నిరంతర సేవలకు గానూ గిద్దలూరు రూరల్ సీఐ జె రామకోటయ్యకు ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత చేతుల మీదుగా ఆయన 'ఉత్తమ సీఐ'గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణలో సీఐ రామకోటయ్య చూపిన చొరవ, విధి నిర్వహణలో ఆయన కనబరిచిన సమర్థత, ప్రజల పట్ల చూపిన జవాబుదారీతనానికి ఈ వార్డు ఆయనను వరించింది. సీఐ రామకోటయ్యకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడం పట్ల గిద్దలూరు మండల ప్రజలు, పోలీస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 15)
మండలంలోని తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ దర్శి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దర్శి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదువుకుని, ఉన్నత భావాలు అలవర్చుకుంటూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యతోనే సమాజంలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందని ఆయన పేరొన్నారు.



ప్రోత్సాహక బహుమతులు అందజేత

ఈ వేడుకల్లో భాగంగా తుమ్మలచెరువు నివాసి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి శ్రీ షేక్ మహబూబ్ విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. 2026 మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ. 10,000, రూ. 6,000, రూ. 4,000 నగదు బహుమతులను ఆయన పంపిణీ చేశారు. వచ్చే సంవత్సరం కూడా ఇలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ తరహా ప్రోత్సాహకాలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచి, వారు మరింత శ్రద్ధతో చదివేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే బుద్దపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ బత్తుల పిచ్చయ్య కుమారులు శ్రీనివాసులు, శేషగిరి మరియు వారి బంధువులు కలిసి పదవ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్సులను, పాఠశాలలోని విద్యార్థులందరికీ పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు ఈ విధంగానే బహుమతులు అందజేస్తామని వారు వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ సయ్యద్ కమాల్ సాహెబ్, సభ్యులు షేక్ బాషా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

100 అడుగుల జాతీయ జెండాతో సిద్ధార్థ విద్యార్థుల భారీ ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 15)
మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటేలా సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు సుమారు 100 అడుగుల భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతబూనిన త్రివర్ణ పతాకాలు, భారీ జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టడంతో మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' వంటి నినాదాలతో విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు సాగడంతో ప్రధాన వీధులు మార్మోగాయి. ర్యాలీ అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లిఖార్జున్ నాయుడు, ఎంపీడీవో మరియదాస్, ఎంఈవో వెంకట భాస్కర్‌రావు, ఎంపీపీ కందుల వెంకటయ్య, టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్, మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, శనగ నారాయణరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఉప్పల హనుమంతు, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, మేడికొండ లక్ష్మణ్, సామ్రాట్, చిరదల రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేటి 80వ స్వాతంత్ర్య దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 15)
ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేటి 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని మండల తహశీల్దార్ కె శిరీ తెలిపారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆమె జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల జీవిత చరిత్రలను తెలియజేశారు. అదే విదంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలోనూ, తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, విద్యాశాఖ, వెలుగు, పోలీస్ స్టేషన్, విద్యుత్‌శాఖ, స్టేట్ బ్యాంక్, కార్యాలయాలు, అన్ని సచివాలయ కేంద్రాలలో జాతీయ త్రివర్ణపతాకాన్ని ఆయా కార్యాలయాల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉత్సాహభరితంగా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కొండా శిరీష, ఎంపీడీవో జయరాం నాయక్, డిప్యూటీఎంపీడీవోరాఘవరావు, మండల వ్యవసాయ అధికారిని పి జోష్నా దేవి, మండల విద్యాశాఖ అధికారులు, దేవరకొండ సుజాత, తుంబేటి శ్రీనివాసులు, తర్లుపాడు మండల ఎస్ఐ సిహెచ్ శివబసవరాజు, మండల విద్యుత్ శాఖ అధికారి హనుమనాయక్, వెలుగు ఏపీఎం రమేష్, ఏపీవో, కార్యాలయాల సిబ్బంది, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని కనులపండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్టేషన్‌లో ఎస్ఐవిద్యార్థులకు స్వీట్‌లు అందించారు. పాఠశాలలల్లో నిర్వహించిన వివిధ రకాల క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.

అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం
ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 15)
అమరవీరుల త్యాగాలు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి, వైద్యులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆసుపత్రిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే పిలుపుమేరకు, కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు అనుమాలశెట్టి శ్యామ్, ఆసుపత్రి అభివృద్ధికి 3 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యేగా చేతుల మీదుగా అందించారు. అనంతరం కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే. అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.










శిక్షణార్థులకు సన్మాన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
రూడ్‌సెట్ సంస్థలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సంస్థలో శిక్షణ పొంది విజయవంతంగా వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థిక పురోగతి చెందుతున్న శిక్షణార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది. వారిలో పి వెంకటేష్, సెల్ఫోన్ రిపేర్ షాపు, రేఖ,టైలరింగ్ మరియు కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, శ్రీనివాస్ రెడ్డి, సీసీటీవీ కెమెరా ఇన్స్టాలేషన్, కుమారి హరిత, బ్యూటీ పార్లర్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వీరందరూ ప్రస్తుతం సంస్థలో జరుగుతున్న టైలరింగ్ శిక్షణార్థులతో మాట్లాడి తమ వ్యాపార విజయాలకు గల కారణాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో రమేష్ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, కెనరా బ్యాంక్, పి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ రూట్ సెట్ సంస్థ, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.








ముండ్లపాడు ఏఈఈ వెంకటేశ్వరరావుకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)
విద్యుత్ రంగానికి చెందిన విశిష్ట సేవలు, వినియోగదారులకు అందించిన సమర్థవంతమైన సేవలను గుర్తిస్తూ ముండ్లపాడు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) కె వెంకటేశ్వరరావు ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆయనకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. తన పరిధిలోని వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడంలో, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో వెంకటేశ్వరరావు కనబరిచిన చొరవకు గాను ఈ ప్రతిభా పురస్కారం దక్కింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ గౌరవం అందుకోవడం పట్ల ఏఈఈ కె. వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి ఈ పురస్కారం ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఈఈ కె వెంకటేశ్వరరావును జిల్లా అధికారులు, విద్యుత్‌శాఖ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)
గిద్దలూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం



సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే గారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని, ఎండా వానలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. వారి సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి వెస్ట్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు
పిల్లలకు బహుమతులు అందజేసిన కార్యకర్త కెపి హైమావతి





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 15)
మండల కేంద్రమైన మర్రిపూడి వెస్ట్ అంగన్వాడీ కేంద్రంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త కెపి హైమావతి పిల్లలకు బహుమతులు అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వెంకట నరసమ్మ, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ ఎస్ఐ వి వేమనకు ఉత్తమ సేవా పురస్కారం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 15)
ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మార్కాపురం రూరల్ ఎస్ఐ వి వేమన, జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఓఎస్‌డి నవీన్ మిశ్రా చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అసాధారణ ప్రతిభ, నిబద్ధత ,విశేష సేవల గుర్తింపుగా ఈ అవార్డు వరించింది. గతంలో పొదిలి ఎస్ఐగా సేవలందించిన కాలంలో కూడా ఆయన ప్రజల, ఉన్నతాధికారుల ఆదరాభిమానాలు పొంది మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. నిజాయితీతో కూడిన సేవా నిరతికి ఎస్ఐ వివేమనకు దక్కిన ఈ అవార్డు పట్ల మార్కాపురం నియోజకవర్గ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

మహిళల రక్షణకు విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావుకు పురస్కారం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 15)
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళల రక్షణ, భద్రత కోసం విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా పోలీస్ స్టేషన్ మరియు శక్తి టీమ్‌కు గుర్తింపు లభించింది. ఈ సేవలకు గాను మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావుకి బాపట్ల జిల్లా మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డా వి. వినోద్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ల చేతుల మీదుగా అవార్డు అందజేశారు. మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, హింస, ఇతర సమస్యలపై తక్షణమే స్పందిస్తూ వారికి అండగా నిలవడం, మహిళల్లో చట్టాలపై అవగాహన కల్పించడం, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను మహిళా పోలీస్ స్టేషన్ మరియు శక్తి టీమ్ నిరంతరం నిర్వహిస్తున్నాయి. మహిళలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా భరోసా కల్పిస్తూ, అవసరమైన సందర్భాల్లో కౌన్సెలింగ్, రక్షణ, చట్టపరమైన సహాయం అందించడంలో శక్తి టీమ్ కీలక పాత్ర పోషిస్తోంది. మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న ఈ సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఐ సుబ్బారావుకు పురస్కారం అందజేసింది. ఈ అవార్డు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీమ్ సభ్యులకు మరింత ఉత్సాహాన్ని అందించడంతో పాటు మహిళల రక్షణ కోసం మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ప్రేరణగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

మహిళా రవాణా, భద్రత, సాధికారతకు ఏడాది పూర్తి
స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)
గిద్దలూరు నియోజకవర్గం ఆర్టీసీ బస్ స్టాండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 80వ వార్షికోత్సవం, అలాగే మహిళా రవాణా, భద్రత , సాధికారతకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్త్రీ శక్తి బస్సులో ప్రయాణిస్తూ, బస్సు కండక్టర్‌తో పాటు మహిళా ప్రయాణికులతో నేరుగా మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా వారు పొందుతున్న ప్రయోజనాలు, ప్రయాణ సమయంలో ఎదురవుతున్న అనుభవాలు, పథకంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే వివరాలు తెలుసుకున్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 15)



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ప్రతి ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయంలో,స్కూల్స్ నందు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.మండల కార్యాలయల సముదాయంలోని రెవెన్యూ కార్యాలయ నందు తహశీల్దార్ జె.ప్రభాకరరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. జాతీయ జెండా అవిష్కరణనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాలను గుర్తు చేశారు.

పోలీస్ స్టేషన్ నందు..మండల ఎస్ఐ రమేష్ అధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు, చట్టాలను గౌరవించడం, బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం ద్వారా స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.

తెదేపా ఆధ్వర్యంలో..మండలంలోని స్థానిక చిన్నగంజాం పార్టీ కార్యాలయంలో మండల మండల నాయకుల ఆధ్వర్యంలో జెండా ఏగరవేసి ఘణంగా స్వాతంత్ర్య దినోత్సవన్ని నిర్వహించారు.రాజుబంగారుపాలెం స్వర్ణ పంచాయతీ కార్యాలయంలో కోకి బాస్కరరెడ్డి అధ్వర్యంలో జేండా అవిష్కరించారు.కోత్తపాలెం స్వర్ణ పంచాయతీ కార్యాలయంలో రేవు నాంచార్లు,రాజు ఉధయ్ బాస్కర్ రెడ్డి,పత్తిపాటి నాగేశ్వరరావు అధ్వర్యంలో జెండా అవిష్కరించారు.

పూలవారిపాలెం ఎంపిపి స్కూల్ నందు.... విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రధానోపాధ్యాయులు సిద్ధం పాపారావు కోరారు.పాఠశాల అవరణలో జాతీయ జెండా ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు.





మాజీ సైనికుల కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముత్తుముల





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)

గిద్దలూరు పట్టణంలోని మాజీ సైనికుల కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాజీ సైనికుల కార్యాలయాన్ని సందర్శించి, మాజీ సైనికులతో ఆత్మీయంగా మాట్లాడారు. దేశ రక్షణ కోసం సైనికులు అందించిన సేవలను కొనియాడుతూ వారి త్యాగాలు, సేవలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎమ్మెల్యేకి శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, సైనిక కుటుంబాల సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి పురపాలక సంఘంలో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 15)

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరి పురపాలక సంఘం కార్యాలయ ప్రాంగణంలో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ పి శ్రీధర్ మాట్లాడుతూ దేశ సమగ్ర



అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ పూర్ణిమ, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవ, సాయి కృష్ణ మునిసిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జిఎల్ సుధారాణి చేతుల మీదుగా జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతు ఎందరో మహానుభావుల త్యాగాల వలన మనం స్వేచ్ఛా, స్వాతంత్రాలను అనుభవిస్తున్నామని వారి త్యాగాలను నిరంతరం స్మరిస్తూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి స్వేచ్ఛ, మానవత్వం, అభివృద్ధి ఫలాలను పొందుతూ దేశంలో గర్వించదగ్గ స్థాయి ఎదగాలని సూచిస్తూ అందరికీ 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

గిద్దలూరు హైస్కూల్ ప్లస్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 15)

గిద్దలూరు లోని పియం శ్రీ హై స్కూల్ ప్లస్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ రసూల్ హాజరయ్యారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ రసూల్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, దేశభక్తి ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని గుర్తు చేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సత్ప్రవర్తనతో మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాల గురవయ్య మాట్లాడుతూ భారతదేశం సాధించిన ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు యువత శాస్త్రీయ దృక్పథంతో, ఐక్యతా భావంతో, సేవా తత్పరతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విజయరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కేవలం హక్కులను అనుభవించడం మాత్రమే కాదని, దేశం పట్ల బాధ్యతను నిర్వర్తించడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవరచుకొని, విద్యలో రాణిస్తూ దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని, మంచి పౌరులుగా ఎదగడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అని సందేశమిచ్చారు. పీరయ్య మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సామరస్యం, రాజ్యాంగ విలువలను కాపాడుతూ "బలమైన దేశం–బాధ్యతగల పౌరులు" అనే లక్ష్యంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఎన్.సి.సి విద్యార్థులు, స్కౌట్ విద్యార్థులు పిరమిడ్స్ తదితర యాక్టివిటీలు చేశారు. ఆటలల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇచ్చారు. విద్యార్థులందరికీ స్వీట్ ప్యాకెట్స్ లను అందజేశారు.పాఠశాల ఉపాధ్యాయులు సగీర్, శ్రీరామి రెడ్డి, శ్రీ నివాసరెడ్డి, శోభారాణి, రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, యస్.యం.సి. సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా పెన్షనర్స్ వెల్కమ్ డే

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)

పొదిలి పెన్షనర్ల భవనంలో జెండా వందనం తరువాత "పెన్షనర్స్ వెల్కమ్ డే" కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం జూన్, జూలై నెలలో రిటైర్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులను పెన్షనర్స్ సంఘంలో చేర్చుకొనుటను " పెన్షనర్స్ వెల్కమ్ డే" కార్యక్రమం నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ మదార్‌వలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను ఈ సంఘం తెలుసుకొని పరిష్కారానికి చొర చూపుతుందని, పెన్షనర్లకు కావలసిన సమాచారాన్ని తెలియచే స్తుందని అన్నారు. సంఘ కార్యక్రమాలను, ఇతర సేవలను గురించి అధ్యక్షులు ఏ బాదుల్లా, అసోసియేటెడ్ అధ్యక్షులు డిఎల్ నరసింహారావు క్లుప్తంగా వివరించారు. అనంతరం కొత్తగా సంఘంలో చేరిన మతుకుమల్లి సుబ్రహ్మణ్యం, మందలపు విజయ్ కుమార్‌రెడ్డి, షేక్ జిలాని భాష, చిలక మోహన్, జాఫర్ జిలాని, ముల్లా గౌస్ సందాని, వెంకట రమణయ్య, గుంటగాని నాగేశ్వరరావులను పూల మొక్కలతో సత్కారం చేసి అభినందనలు తెలిజయేశారు. ఈ కార్యక్రమంలో బాదుల్లా, మదార్‌వలి, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఆగస్టు 15)

80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని స్పీక్‌ఏగ్రీస్ స్టార్ పెర్టిలైజర్ లిమిటెడ్ వారి సహాయంతో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ , నోట్ బుక్స్ ను మండల వ్యవసాయశాఖ అధికారి సంగమేశ్వరరెడ్డి, ఎరువు దుకాణాల యజమానులు పలువురు పంపిణీ చేశారు.

హర్ ఘర్ తిరంగా వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉలవపాడు మండలం నందు హర్ఘర్ తిరంగా వారోత్సవాల్లో భాగంగా ఈరోజు హై స్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి సురేష్ మాట్లాడుతూ ఆగస్టు 15 న ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని ప్రతి పౌరునిలో దేశ గౌరవాన్ని పెంచే విధంగా జాతీయ స్ఫూర్తి కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ ర్యాలీలో మండల తహసిల్దార్ ఏవి రవిశంకర్, మండల విద్యాశాఖ అధికారి 1 పివి రత్నం, ఎంఈఓ 2 పివి రమణయ్య, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్, ఎన్ జగదీష్, ఉపాధ్యాయులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది, పోలీస్‌శాఖ సిబ్బంది, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్ సేవల పై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ప్రశంసలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆయుష్ స్టాల్‌ను సందర్శించిన ప్రముఖులు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 15)

జిల్లా కేంద్రమైన బాపట్లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కలెక్టరేట్ పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆయుష్ స్టాల్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యాధికారి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అందిస్తున్న వైద్య సేవల గురించి కలెక్టర్ మంత్రికి వివరించారు. ఉప్పుటూరు ఆసుపత్రిలో హోమియో సేవలు ప్రజలకు ఎంతో చేరువయ్యాయని, రోగుల తాకిడి గణనీయంగా పెరిగిందని, యోగా నోడల్ అధికారిగా కూడా ఆయన విశేష ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఈ వివరాలు తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ డాక్టర్ చంద్రశేఖర్‌ను కరచాలనం చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల్లో ఎక్కువగా ఏయే సమస్యలతో బాధపడుతున్నారని మంత్రి ఆరా తీయగా కీళ్ల నొప్పులు, వివిధ రకాల చర్మ వ్యాధులతో బాధపడే బాధితులే అధికంగా వస్తున్నారని డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

సిఎస్ఆర్ శర్మ కళాశాలలో ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
సిఎస్ఆర్ శర్మ కళాశాలలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, కళాశాల మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, సెక్రటరీ కరస్పాండెంట్ కరవది రాఘవరావు, ట్రెజరర్ ఓరుగంటి నరసింహశాస్త్రి,





పాలకవర్గసభ్యులు యడవల్లి రామకృష్ణ, పివి రమణయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొని తొలుత స్వామి వివేకానంద విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులను దేశభక్తి, ఆదర్శ భావాలు కలిగిన వారుగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన, అధ్యాపకుల పైన ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా రక్తదానం పై నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులను సర్టిఫికెట్లను అందజేశారు. సిఎస్ఆర్ శర్మ విద్యాలయ ప్రిన్సిపాల్ దిగ్విజయ్, మనోజ్ఞ కుమార్, గాయత్రి, ఎంవి ఎస్ శాస్త్రి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సిఎస్ఆర్ శర్మ విద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు మహనీయుల వేషధారణలో అలరించారు.

భూమయ్యపల్లె పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 15)
మైదుకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (భూమయ్య పల్లె)లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. దేశభక్తి నింగినంటేలా సాగిన ఈ వేడుకల్లో



పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వాసవి క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకావిష్కరణ అనంతరం సభను ఉద్దేశించి ప్రముఖులు మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ, సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు వాసవి క్లబ్ నాయకులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తున్న వాసవి క్లబ్ అధ్యక్షుడు సందీపూటి సతీష్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తరపున శాలువా కప్పి ఘనంగా చిరుసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ దొంతు సుబ్రమణ్యం, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సర్వీస్ మెంబర్ పబ్బతి గోపాల్, వాసవి క్లబ్ అధ్యక్షుడు సందీపూటి సతీష్, మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్లాన్ని చెన్నకేశవ ప్రసాద్, మండల కమిటీ అధ్యక్షులు నూకల సత్యనారాయణ, వాసవి క్లబ్ సెక్రటరీ కిషోర్, పాస్ట్ ట్రెజరర్ కుప్పం కిషోర్, క్లబ్ సభ్యులు కేశవులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణంతో ఉత్తమ జీవన ప్రమాణాలు

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 15)
మహిళా సాధికారితకు స్త్రీ శక్తి పథకాలతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలందరికీ ఉత్తమ జీవన ప్రమాణాలను పెంచిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి ఏడాది కావస్తున్న సందర్భంగా స్థానిక మహిళా సంఘాలు, కూటమి పార్టీల మహిళ నేతల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మొదటి వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బస్సులో మహిళలను ఆప్యాయంగా పలకరించి, ఉచిత ప్రయాణానికి సంబంధించిన టికెట్లను వారి అందించారు. బస్టాండ్ నుంచి రాయవరం జంక్షన్ వరకు పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే సూపర్ సిక్స్ పథకాల హామీలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాలను తీసుకొచ్చిందని వివరించారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, డ్వాక్రా రుణాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చేందుకు ప్రత్యేక బ్యాంకు రుణాలు వంటివి ఎన్నో ప్రభుత్వం అందజేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మార్కెట్ యార్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 15)
వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. అనంతరం మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ స్వయంగా యూనిఫామ్‌లను అందజేశారు. సిబ్బంది, రైతులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కాలంగి శ్రీనివాసరావు వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్, ఉప అధ్యక్షులు ఈపినగండ్ల యోగేశ్వరరావు, యార్డ్ సూపర్వైజర్ రాఘవ 11 వార్డు పార్టీ అధ్యక్షులు గుంటకల నాగేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జి మక్కెన మహేష్, వార్డు నాయకులు అధికారులు, డైరెక్టర్లు, స్థానిక నాయకులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి


స్వాతంత్ర వేడుకల్లో పాల్గొని

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చీఫ్ విప్ జీవీ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 15)
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను దేశభక్తితో నిర్వర్తించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వినుకొండలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని చీఫ్ విప్ కార్యాలయం వద్ద జెండా వందనం కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయం, పురపాలక సంఘం కార్యాలయం, ఎన్ఎస్పి కాలనీలోని అంబేద్కర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, ప్రెస్ క్లబ్ వద్ద జరిగిన స్వాతంత్ర వేడుకల్లో పాల్గొని చీఫ్ విప్ జీవి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యంగా ఏపీ స్వర్ణాంధ్ర -2047 విజన్ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని, రాష్ట్ర ప్రజలందరూ ఈ లక్ష్యాన్ని తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.







స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 15)
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మైదుకూరు నియోజకవర్గంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని రాయల్ సర్కిల్ నాలుగు రోడ్ల కూడలి వద్ద నిర్వహించిన జాతీయ జెండా వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను కొనియాడుతూ వారి త్యాగాల ఫలితంగానే మనం ఈరోజు స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ జెండా వందనం అనంతరం అక్కడ పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. విద్యార్థి దశ అనేది జీవితంలో అత్యంత విలువైన దశ అని ఈ దశలోనే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మీరు సాధించే ప్రతి విజయం మీ కుటుంబానికే కాకుండా మన సమాజానికి మన రాష్ట్రానికి మన దేశానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. విద్యార్థులు కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా తమ ప్రతిభను పెంపొందించుకోవాలని మంచి విద్యతో పాటు దేశభక్తి క్రమశిక్షణ నైతిక విలువలు సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వానిపెంట రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు కళాశాల సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకానికి గౌరవం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి భావాలను ప్రతిబింబించే కార్యక్రమాలను అభినందించారు. యువతలో దేశభక్తి సామాజిక బాధ్యత సేవాభావాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. దేశం మనకు ఇచ్చిన స్వేచ్ఛను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి మన వంతు కృషి చేస్తూ మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని భారతదేశాన్ని మరింత శక్తివంతమైన అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 15)
వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం అనంతరం ఎస్పీ పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వేడుకల్లో పాల్గొన్న పోలీసు అధికారులు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్ సుధాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు టి రెడ్డెప్ప, దారెడ్డి భాస్కర్‌రెడ్డి, డిసిఆర్బి సిఐ ఈశ్వర్‌రెడ్డి, ఆర్ఐ సోమశేఖర్ నాయక్‌తో పాటు జిల్లా క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితో జిల్లాను మరింత ముందుకు తీసుకెళదాం
జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపు







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 15)

స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వైఎస్ఆర్ కడప జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 79 ఏళ్ల క్రితం స్వాతంత్ర్యం పొందిన భారతదేశం నేడు ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా ఎదిగిందని, అప్పటి నుండి ఇప్పటివరకు దేశం సాధించిన అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, పరిణామాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ప్రపంచంలో భారత్ తనదైన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్న తరుణంలో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలు దేశానికే స్ఫూర్తిగా నిలుస్తుండటం మనందరికీ గర్వకారణమని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లాలో మరింత ఆరోగ్యవంతంగా, నాణ్యతతో చేపట్టిన "స్మార్ట్ కిచెన్" వ్యవస్థపై నీతీ ఆయోగ్ ప్రశంసలు లభించడం జిల్లా యంత్రాంగం చేపట్టిన వినూత్న ఆలోచనలకు, సమర్థవంతమైన అమలుకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపుగా పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించడంతో పాటు ఆహార తయారీ, సరఫరా, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అంతేకాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ప్రాజెక్ట్ కూడా జిల్లాలో వినూత్న మార్పులకు నాంది పలుకుతోందని కలెక్టర్ తెలిపారు. యువతలోని సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు కార్యరూపం ఇచ్చే ఉద్దేశంతో చేపట్టిన 'స్టార్ట్ అప్ కడప' ద్వారా ఏడాదికి 100 నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. యువతలోని ప్రతిభను ప్రోత్సహించి, వారి ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలచడంతో పాటు ఉపాధి కల్పించే స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లాను పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "ఇన్వెస్ట్ కడప" యువతలో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించే లక్ష్యంతో స్టార్టప్ కడప వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని కలెక్టర్ వివరించారు. భారీ పరిశ్రమలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, సిమెంట్ పరిశ్రమల విస్తరణ వంటి పెట్టుబడులతో జిల్లాలో పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని, తద్వారా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు యువత నైపుణ్యాలను, పారిశ్రామిక అవకాశాలను సద్వినియోగం చేసుకుని జిల్లా ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశం సాధిస్తున్న ఆర్థిక వృద్ధికి అనుగుణంగా జిల్లాల ఆర్థిక ప్రగతి కూడా వేగవంతం కావాలని, అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చివరి వ్యక్తికి చేరేలా పనిచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం సాధించిన ప్రగతితో సంతృప్తి చెందకుండా భవిష్యత్ తరాలకు మరింత మెరుగైన, అభివృద్ధి చెందిన వైఎస్ఆర్ కడప జిల్లాను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

900 అడుగుల జాతీయ పతాకంతో
ఒంగోలులో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశ ప్రగతికి ప్రజలకు సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఒంగోలు నగరంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అద్దంకి బస్టాండ్ నుంచి కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ బొమ్మల సెంటర్ వరకు సుమారు 900 అడుగుల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం శాంతి, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతోందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గత 12 సంవత్సరాలుగా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయని తెలిపారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. అనంతరం భారతమాత, అన్న నందమూరి తారక రామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకటరావు, టీడీపీ నగర అధ్యక్షుడు బండారు మదన్, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు, కూటమి పార్టీల నాయకులు, టీడీపీ నేతలు, మహిళా నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







సరస్వతి శిశు మందిర్‌లో
ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 15)

శ్రీ సరస్వతి శిశు మందిరం నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లశీ కొండు వెంకటరమణ, సెక్రటరీ సి,వి నాగేశ్వరావు, సిరిగిరి వెంకటేష్ సరస్వతి శిశు మందిరం గౌరవ అధ్యక్షులు కేవీ సుబ్బారావు, కొండపల్లి సుభాష్, రామకోటి రాజు, పెద్ది సుధాకర్ మరియు పల్లెం శెట్టి శ్రీనివాసులు, ఆవుల బాల నరసింహులు, హనుమంతు బాల నరసింహులు, బోలా నారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, భాశికలా శ్రీనివాసులు, కుప్పల విజయ్, బైనబోయిన శివ, స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు వాసవి వనిత క్లబ్ సభ్యులు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురిని సరస్వతి శిశు మందిరం కమిటీ పెద్దలు శాలువాతో సత్కరించారు. మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని మహాత్మా గాంధీజీ ఆశ యా సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి ట్రెజరర్ దేవత లలిత, డి శిరీష, బచ్చు పార్వతమ్మ, జూటూరు కళ్యాణి, జూటూరు పద్మావతి, చింతకుంట ధనలక్ష్మి, కోటేశ్వరమ్మ, భూపాలం రాఘవేంద్రరావు, భార్గవ్ రమణ, పలువురు పాల్గొన్నారు.







ఆంగ్ల ఉపాధ్యాయురాలికి జిల్లా స్థాయి గుర్తింపు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 15)



స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన ఆంగ్ల భాష ఉపాధ్యాయురాలు టి ఉమారానికి శనివారం జిల్లాస్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 15)

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక పంచాయతీ కార్యాలయంలో వెలగపూడి శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. వారి సేవలకు గుర్తింపుగా దుస్తులు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మండవ ప్రసాద్, మండవ మురళీమోహన్, శేషారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 15)

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో జూనియర్ కళాశాలలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యత గురించి వివరించారు. పలు పాఠశాలలో సాంస్కృతి కార్యక్రమాలు ప్రసంగాలతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు, ఎంపీడీవో సతీష్ బాబు, తహసీల్దార్ వి.పుల్లారావు, కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర బాబు, కొండపి ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ, కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, పల్లపోతు ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు వెలగపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇస్లాంపేట తెలుగు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి
పొదిలి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)
స్థానిక ఇస్లాంపేట తెలుగు పాఠశాలలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇమాంసా ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ప్రసంగిస్తూ, ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులందరూ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు అందించే నాణ్యమైన విద్యను అభ్యసించి, రేపటి భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలని పిలుపునిచ్చారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణను అలవాటు చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు హితవు పలికారు. అనంతరం ఆయన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉచిత విద్యాబోధన పొందాలని సూచించారు. ప్రైవేటు చదువుల పేరుతో అనవసరంగా డబ్బు ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదని, ప్రభుత్వ వసతులను వాడుకోవాలని కోరారు. అనంతరం పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏఎంసీ చైర్మన్ జన్మదిన వేడుకలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఇమాంసా జన్మదినం కూడా కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు బాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు రహానా బేగం, సీఆర్పీ కిరణ్మయి, ఏఎంసీ వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగధనుల త్యాగాలపై నవ భారత పునాదులు

మాచర్ల నియోజకవర్గంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

మువ్వన్నెల జెండాని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 15)
త్యాగధనుల త్యాగాల పై నవ భారతం పునాదులు వేసుకుని పురోగమిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్లాఘించారు. నియోజవర్గం వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఎంతో ఘనంగా జరిగాయి. ముందుగా మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని ప్లైటెక్ ఎవియేషన్ అకాడమి నందు, తరువాత మాచర్ల పట్టణంలోని



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలి, తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమన ముఖ్య అతిధిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ చేసిన నినాదాలతో దేశ భక్తి ఫరిడవిల్లింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, దేశభక్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో భారతదేశం ప్రపంచ స్థాయిలో అన్నీరంగాల్లో పోటీ పడుతోందని చెప్పారు. ఏపీని అగ్రపదంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు చేస్తున్న కృషి ప్రసంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణు, అకాడమి కెప్టెన్ మమత, స్థానిక ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

గీతాంజలి స్కూల్ నందు ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 15)
స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గీతాంజలి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎండ్లూరి శేషగిరిరావు పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ గావించి చిన్నారులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల జీవితాలు అర్పిస్తే మనకు స్వాతంత్రం సిద్ధించిందని ఏదో ఆషామాషీగా రాలేదని అట్టి స్వాతంత్రాన్ని ఈనాటి రాజకీయ నాయకులు తమ స్వలాభం కోసం బ్రష్టు పట్టిస్తున్నారని తెలిపారు. కాబట్టి చిన్నారులు సరైన విద్యా ప్రణాళికతో ముందుకు సాగి జాతికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా ఎదిగి భరతమాత రుణం తీర్చుకోవాలని అలాగుననే తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని కోరారు. అనంతరం చిన్నారులు ఇండియా మ్యాప్ రూపంలో చేసిన మానవహారం చూపరులను విశేషంగా అలరించింది. కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ ప్రిన్సిపల్ టి కృష్ణవేణి, కరెస్పాండెంట్ వై లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభాగ్యుల ఆరోగ్యానికి అండ సీఎం రిలీఫ్ ఫండ్ -ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 15)
అనారోగ్యంతో బాధపడుతూ వైద్య పరంగా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహానిధి వెన్నుదన్నుగా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. మాచర్ల పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ పరిధిలో దాదాపు 60 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 38లక్షలు విలువ చేసే నగదు చెక్కులను లబ్ధిదారులకు ఆయన చేతులమీదిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలి

ఒంగోలు సిపిఐ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఆర్ వెంకట్రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీపీఐ కార్యాలయంలో జాతీయ పతకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర్ కార్యదర్శి సిపిఐ రాష్ట్ర సమితి పంపిన ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ఎంతో మంది మహానీయులు, అమరవీరులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. వారి పోరాట పటిమ, త్యాగ నిరతి చిరస్మరణీయమైనవన్నారు. స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందాలన్నదే అమరవీరుల ఆశయమని, వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరాంకితం కావాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. సమాజంలో అసమానతలు తొలగిపోయి, రాజ్యాంగబద్ధమైన హక్కులు రక్షించబడినప్పుడే అమరుల త్యాగాలకు నిజమైన సార్థకత చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రతను, అభ్యుదయాన్ని కాపాడుకోవడానికి ప్రజాశ్రేణులు నిరంతరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ రామకృష్ణ ఏఐపియుసి జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు కొత్తకోట వెంకటేశ్వర్లు, ప్రభాకర్, మహిళ, విద్యార్థి ,యువజన, సంఘాల నాయకులు పాల్గొన్నారు

స్త్రీ శక్తి పథకం మహిళలకు ఆర్థిక భరోసా
ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)
ఒంగోలు నియోజకవర్గంలో మహిళలతో కలిసి కర్నూల్ రోడ్డు ఆర్టీసి బస్ స్టాండ్ నుండి మంగమూరు రోడ్డు జంక్షన్ వరకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ లు ప్రయాణించారు.




మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్త్రీ శక్తి" పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంగోలు నగరంలో "స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులతో, ఆర్టీసీ బస్సు కండక్టర్లతో ముఖాముఖిగా మాట్లాడి స్త్రీ శక్తి పథకం అమలు తీరు, అందుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు, మహిళల సూచనలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకం వల్ల నెలకు సుమారు రూ.1,500 వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవుతోందని ఒక మహిళ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కి తెలిపారు. మరో మహిళ స్త్రీ శక్తి పథకంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో కూటమి పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్ నిర్వహణలో ప్రతిభ
ఈమని రజనికి బెస్ట్ సూపర్‌వైజర్ అవార్డు

పథక సంచాలకులు జి జోసెఫ్ చేతుల మీదుగా అందుకున్న ప్రశంసా పత్రం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 15)
ఒంగోలు జిల్లా నీటి నిర్వహణ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈమని రజనికి బెస్ట్ ప్లాంటేషన్ సూపర్‌వైజర్ అవార్డు లభించింది. జిల్లా పథక సంచాలకుల చేతుల మీదుగా ఈ అవార్డును ఆమె అందుకున్నారు. ప్లాంటేషన్ నిర్వహణలో అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మొక్కల సంరక్షణ, అభివృద్ధిలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. అవార్డు అందుకున్న ఈమని రజని అధికారులు, సహచరులు, మిత్రులు అభినందించారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ సూపర్ వైజర్ రజని తన పనితీరును గుర్తించి బెస్ట్ ప్లాంటేషన్ సూపర్‌వైజర్ అవార్డుకు ఎంపిక చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమం, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకులకు జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ప్రకాశం జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు హాజరై జిల్లా పోలీస్ సిబ్బందికి, వేడుకలకు విచ్చేసిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయాధీశులకు, అధికారులకు, పోలీసులకు, మీడియా ప్రతినిధులకు,ఆడపడుచులకు యావన్మందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పెరేడ్ కమాండర్ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, పరేడ్ పరిశీలన వాహనం ఎక్కి పరేడ్ ప్లటూన్లను పరిశీలించి తిరిగి సభా వేదిక చేరుకొన్నారు. అనంతరం తన ప్రసంగంలో స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాల గురించి గుర్తు చేసుకున్నారు. జిల్లా ప్రగతిని, అభివృద్ధి పనులు మరియు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను మంత్రి వివరించారు. ప్రీవెన్టివ్ పోలీసింగ్, శాస్త్రీయ దర్యాప్తు, ప్రజల భాగస్వామ్యంతో గత రెండు సంవత్సరాల్లో నేరాలను 26 శాతం, మహిళలపై నేరాలను 23 శాతం తగ్గించాం. మాదకద్రవ్యాల నిర్మూలనలో 73 కేసులు నమోదు చేసి 322 మందిని అరెస్టు చేశాము. 554.38 కిలోల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాము. గత 6 నెలలో ఎస్సీ, ఎస్టీలపై వివక్షకు సంబంధించిన నేరాలు 34% తగ్గాయన్నారు. మహిళల భద్రతకు శక్తి యాప్ ప్రచారం, స్వీయరక్షణ శిక్షణలు నిర్వహించాము. రోడ్డు భద్రతలో ఈ4 విధానాన్ని అమలు చేసి, రోడ్డు ప్రమాదాల్లో మరణాలు 5 శాతం తగ్గించాం. సిసిటివి-360, డ్రోన్ పోలీసింగ్ ద్వారా 7 వేల 413 సీసీటీవీ కెమెరాలు, 31 డ్రోన్లతో నేరాల నివారణను బలోపేతం చేశాము. డయల్ 100/112 ద్వారా గత రెండు సంవత్సరాల్లో 912 కేసులు నమోదు చేసి, 120 మందిని రక్షించామన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారి కుటుంబ సభ్యులను మంత్రి, జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక చక్కటి డెమో నిర్వహించారు. అనుకోకుండా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసు శాఖకు గాని, అత్యవసర వైద్య సేవల కోసం గాని ఫోన్ చేస్తే, సమాచారం అందుకున్న సంబంధిత శాఖకు చెందిన సిబ్బంది మాత్రమే ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకుంటారు. ఇలా ఒక్క శాఖ మాత్రమే స్పందించడం వల్ల ప్రమాద బాధితులకు సకాలంలో అవసరమైన సహాయం అందక, కొంత నష్టం జరిగే అవకాశం ఉంటుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రకాశం జిల్లా పోలీసులు వినూత్న ఆలోచనతో, జిల్లా కలెక్టర్ పరిశీలనలో 4ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరైనా 112 పోలీసులకు లేదా 108 అత్యవసర సేవలకు ఫోన్ చేసిన వెంటనే, సంబంధిత అన్ని శాఖలకు తక్షణమే సమాచారం చేరుతుంది. 112కు సమాచారం అందిన వెంటనే రోడ్డు సేఫ్టీ టీమ్ వాట్సాప్ గ్రూప్‌లో సమాచారాన్ని షేర్ చేస్తారు. దీని ద్వారా నిమిషాల వ్యవధిలో ప్రమాదం జరిగిన ప్రదేశానికి సంబంధిత శాఖల సిబ్బంది చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందిస్తారన్నారు. అంతే కాకుండా ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఏవైనా ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే, వాటిని గుర్తించి తక్షణమే సరిదిద్దే చర్యలు చేపడతారు. అవసరమైతే అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సి వస్తే వాటిని కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారు. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన బాధితులకు సమీపంలోని ఆసుపత్రి యాజమాన్యంతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకుని, బాధితులు ఆసుపత్రికి చేరుకున్న వెంటనే తక్షణ వైద్యం అందేలా చర్యలు చేపడతారు. ఇలా 4ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా చర్యలు చేపట్టడం జరుగుతుంది. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధిని తెలుపుతూ ప్రత్యేకంగా తయారు చేసిన శకటాల ప్రదర్శనను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ విద్యార్థులు, కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విధుల్లో పోలీసుశాఖ అధికారులకు, సిబ్బందికి పోలీసు సేవా పతకాలు, ప్రశంసా పత్రాలను మంత్రి ప్రదానం చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవిన్యూ అధికారులు, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) యన్ యుగంధర్‌బాబు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, ప్రముఖులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలి
కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 15)


స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డులో ఉన్న మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు కెవి సుబ్బారావు మాట్లడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం అనే మార్గాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. దేశాభివృద్ధిలో గాంధీజీ అందించిన సేవలు చిరస్మరణీయమని, నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రశాంతమైన, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ పబ్బతి శేఖర్, జిల్లా సెక్రటరీ సివి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుధాకర్, కొలిశెట్టి సుబ్బారావు, మెంటా నాగేంద్ర పాల్గొన్నారు. అలాగే జిల్లా మహిళా మండలి ట్రెజరర్, బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, దొంతంశెట్టి శిరీష, జూటూరు కళ్యాణి, పద్మ, బచ్చు పార్వతమ్మ, సముద్రాల సత్యవతితో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించి, తమ సందేశాన్ని అందించారు.

సిఐ రాజేష్ కుమార్, ఎస్ఐ సూరెడ్డి రాజేష్‌లకు ఉత్తమ సేవా పురస్కారాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)

శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించడంలో విశేష ప్రతిభ చూపిన పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం రాజేష్ కుమార్, పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ లను ఉత్తమ సేవా పురస్కారాలు వరించాయి. శనివారం మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఒఎస్టి నవజ్యోతి మిశ్రాలు ముఖ్య అతిథులుగా హాజరై పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలు, అవార్డులను అందజేశారు. విధి నిర్వహణలో అంకితభావం, నేరాల నియంత్రణలో చూపిన చొరవ, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ అందించిన సేవా తత్పరతను గుర్తించి జిల్లా యంత్రాంగం వారిని ఈ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు పొదిలి మండల ప్రజలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పోలీసుశాఖ ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.





శ్రీ హర్షిణి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యెడుగుండ్లపాడులోని శ్రీ హర్షిణి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కార్యదర్శి, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, అలాగే కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ దేశం పట్ల ప్రేమ, బాధ్యత ప్రతి ఒక్కరిలో నిరంతరం ఉండాలి. యువత కేవలం చదువులోనే కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా ముందుండాలి. నిజమైన దేశభక్తి మన పనుల ద్వారా ప్రతిఫలించాలిలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం మనకు స్వేచ్ఛ విలువను గుర్తు చేసే రోజు. విద్యార్థినులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం అలవరచుకుని దేశ భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలి అని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత మరియు దేశ సేవ పట్ల నిబద్ధతను మరింత పెంపొందించాయి. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు దేశ ప్రజలందరికీ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్ఎస్ఎన్‌లో జెండా ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ జెండా మన దేశ స్వాతంత్రానికి, ఐక్యతకు, గౌరవానికి ప్రతీక అని, త్రివర్ణ పతాకం లోని కాషాయం ధైర్యం, తెలుపు శాంతి, ఆకుపచ్చ అభివృద్ధి, సస్యశ్యామలానికి ప్రతీకలని, మధ్యలో ఉండే అశోక చక్రం ధర్మం, న్యాయం, నిరంతర పురోగతి నీ సూచిస్తుందని, విద్యార్థులు దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణ ను పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చీఫ్ ప్రోగ్రామ్ అధికారులు, శ్యామల, సౌజన్య, నిరుష, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, అధ్యాపకులు అంజయ్య, రాయుడు, పి ఖాజపీర్, పి గఫూర్, పి రాజశేఖర్, వి నారాయణ పాల్గొన్నారు.

వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా ప్రార్థనాలయాల్లో పూజలు నిర్వహించండి ప్రజలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 15)
త్వరలో వెలుగొండ ప్రాజెక్టు నుండి నీటి విడుదల సందర్భంగా శనివారం సాయంత్రం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మండలంలోని గార్లదిన్నె గ్రామంలోని వెలుగొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు కొనకనమిట్ల పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కాపురం ప్రాంత అభివృద్ధికి గత ప్రభుత్వంతో పోలిస్తే అన్ని విధాలుగా మరింత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఆదివారం నుండి నియోజకవర్గంలోని అన్ని ప్రార్థనాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. "సాధించిన ప్రతి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి" అని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మార్కాపురం ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మార్కాపురం జిల్లా ఏర్పాటు ఈ ప్రాంత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు మార్కాపురం ప్రాంతానికి చేరి రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. వెలిగొండ జలాలతో మార్కాపురం ప్రాంతం సస్యశ్యామలంగా మారి రైతుల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ఇంటింటికీ కొళాయి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబానికి తాగునీటి సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మార్కాపురం ప్రాంతంలో ఉద్యాన పంటలకు మరింత ప్రోత్సాహం కల్పిస్తూ హార్టికల్చర్ హబ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనివల్ల రైతులకు కొత్త అవకాశాలు, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
మార్కాపురం ప్రాంత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. వెలిగొండ ప్రాజెక్టు జలాలు మార్కాపురం ప్రాంతానికి త్వరలో వస్తాయని రైతుల చిరకాల స్వప్నం నెరవేరు నందుని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలని కూడా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ఎపిఎంకి ఉత్తమ ప్రసంశపత్రం

స్ఫూర్తివంతమైన ప్రతిభతో జిల్లా స్థాయిలో అత్యుత్తమ గుర్తింపు
గోట్టిపాటి, కలెక్టర్ చేతులమీదుగా నేడు పురస్కారం అందజేత





(షణ్ముఖ వెలుగు, చినగంజాం, ఆగస్టు 15)
బాపట్ల జిల్లా కలెక్టరేట్ నందు శనివారం జరిగిన 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో డిఅర్డిఏ,వెలుగు మరియు మేప్మా శాఖల నందం ప్రజలకు అత్యత్తమ సేవలు,స్ఫూర్తివంతమైన ప్రతిభ చూపినందుకుగాను విద్యుత్ శాఖ మంత్రివర్యులు గోట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక ఉద్యోగిగి అందించే ప్రసంశ పత్రంన్ని మండల ఎపిఎంగా సేవలు అందిస్తున్న గద్దే పేద్ద సుబ్బారావుకి అందజేశారు. సదరు ఎపిఎం గద్దే పెద సుబ్బారావు ప్రతిభ తో, అంకితభావంతో, నిజాయితీగా తమ విధులను నిర్వర్తిస్తూ మహిళలు, దివ్యంగులు, ఎస్సీ, ఎస్టీ, సన్నకారు రైతుల అభివృద్ధికి అయిన చూపిన చోరవకు చేసిన కృషికి ప్రసంశపత్రం అఁదుకున్నారు.ఎపిఎం పెద్ద సుబ్బారావు తోపాటు మండలంలో వెలుగు కార్యాలయంలో సిసిగా సేవలు అందిస్తున్న సిసి వెంకటస్వామికి ఉత్తమ ఉద్యోగిగ ప్రసంశపత్రం అందుకున్నారు.
ఇది వారిలో ఉత్సాహాన్ని పెంచి భవిష్యత్తులో మరింత మెరుగ్గా పనిచేసేలా ప్రేరేపిస్తుంది.విభాగంలో వారు అందించిన గాను ఈ ప్రశంసా పత్రాన్ని బహూకరిస్తున్నాము.ఉత్తమ ఎపిఎంగా ప్రసంశపత్రం అందుకున్న సందర్భంగా వారు భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించాలని, మరిన్ని విజయాలు సాధించాలని, తమ కెరీర్‌లో మరింతేత ఎత్తులకు ఎదగాలని మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తు ఎపిఎంని అభినందించారు.

కుర్రా ప్రసాద్ కు విశిష్ట సాహిత్య సేవా పురస్కారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 15)



జిల్లాలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ను స్థాపించి 2003 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవాలను నిర్వహించి, రాష్ట్ర స్థాయిలో "కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహితీ పురస్కారాల" ను తెలుగు భాషా వికాసానికి ప్రముఖ సాహితీవేత్తలకు అందజేస్తూ కవిసమ్మేళనాలను ఏర్పాటుచేసి వందలాది మంది కవులను ప్రోత్సహిస్తూ తెలుగు సాహిత్య రంగానికి విశేష కృషి చేస్తున్న సాహితీవేత్త కుర్రా ప్రసాద్ బాబు కు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆయనకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షవర్ధన్ రాజు, ఉత్తమ సాహిత్య సేవా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవ అధ్యక్షురాలు టి అరుణ, కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, మిడసల మల్లికార్జునరావు, కనమాల రాఘవులు,రాహుల్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు కరణం రాఘవరావు, తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

మార్టూరులో ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో తిరంగా ర్యాలీ

100 అడుగుల జెండాతో విద్యార్థుల భారీ ప్రదర్శన
మార్టూరు ఎమ్మెస్ ఎన్ స్కూల్ నుంచి ప్రదర్శన
జయహో భారత్ వందేమాతరం నినాదంతో మారుమోగిన మార్టూరు
తిరంగా జెండా చేతబట్టి అగ్ర భాగాన ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఆగస్టు 15)
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మార్టూరులో దేశభక్తి భావం ఉరకలెత్తింది. స్థానిక ఎమ్మెస్ఎన్ పాఠశాల నుంచి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో మార్టూరు వీధులను మార్మోగించారు. ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 100 అడుగుల పొడవైన త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు అందరూ కలిసి భుజాలపై మోస్తూ ప్రదర్శనలో ముందుకు సాగారు. ఈ దృశ్యం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. తిరంగా జెండాను స్వయంగా చేతబూని ఎమ్మెల్యే ఏలూరి ప్రదర్శనకు అగ్రభాగాన నడిచారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాలుపంచుకున్నారు. ఎమ్మెస్ఎన్ పాఠశాల నుంచి బయలుదేరిన ఈ ప్రదర్శన మార్టూరులోని ప్రధాన వీధుల గుండా సాగింది. నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అంతా ఒక్కటై కదం తొక్కుతూ, చేతుల్లో తిరంగా జెండాలు, ప్లకార్డులు పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా "జయహో భారత్", "వందేమాతరం" నినాదాలతో యావత్ మార్టూరు మార్మోగిపోయింది. ప్రదర్శన పొడవునా రోడ్డుకు ఇరువైపులా ప్రజలు బారులుతీరి తిరంగా ర్యాలీని తిలకించారు. విద్యార్థుల ఉత్సాహం, ప్రజల భాగస్వామ్యం, నాయకుల నేతృత్వం కలగలిసిన ఈ దృశ్యం మార్టూరులో దేశభక్తి వాతావరణాన్ని నింపింది. ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు అందరూ ఏకతాటిపైకి వచ్చి నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీ మార్టూరు చరిత్రలో మరో దేశభక్తి ఘట్టంగా నిలిచిపోయింది.



ఆల్ఫా హై స్కూల్‌లో అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 15)
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పొదిలి ఆల్ఫా హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పొదిలి ఎంఈఓ 1 బివి రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వేల్పుల వెంకట్, వైస్ ప్రిన్సిపాల్ ప్రిస్కిలా రాణి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం గురించి సందేశాన్ని, వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి అందించారు. వేడుకల అనంతరం విద్యార్థులు మరియు సిబ్బందికి స్వీట్లు, హాట్ పంపిణీ చేశారు. దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
14 | 16.08.26 ఆదివారం

మైదుకూరు పరిధిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 15)

మైదుకూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సొసైటీలు, రాజకీయ పార్టీ ఆఫీసులు, విద్యాసంస్థల్లో ముప్పన్నెల జెండా రెపరెపలాడింది. మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపి రవీంద్ర ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, డైరెక్టర్లు హాసేన, బి ఆశీర్వాదం, నర్సింహగౌడ్, సరిటాల వీరయ్య, రమణయ్య, వెంకటసుబ్బయ్య, జయలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, చాపాడు మండల టీడీపీ అధ్యక్షులు వై.వి. సుబ్బారెడ్డి, అక్బర్ సలీమ్, దువ్వూరు శేషయ్య, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మైదుకూరు వ్యవసాయశాఖ అధికారి శివ శంకరరెడ్డి, మైదుకూరు పురుగు మందుల డీలర్లు ఉత్సాహంగా పాల్గొని జెండా వందనం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు, పౌరులకు స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మైదుకూరు సిండికేట్ వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సొసైటీ చైర్మన్ పాశం మారుతి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి రైతన్నలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోశెట్టి రామమోహన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన డిగ్రీ కళాశాల అధ్యాపకులు చలమయ్య మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ నాయకుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి మూడే సురేంద్ర నాయక్, పిడిలు రామ్ నాయక్, ఫాతిమా, సీనియర్ ఉపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు, కె. ఆనందరావు, ఎ. రాముడు, తవ్వా ఓబుల్ రెడ్డి, బి. మాధవీలత, రమాదేవి, భారతి, స్వర్ణలక్ష్మి, మధురిమ, గురుమోహన్, తేజ, అమరావతి తదితరులు పాల్గొన్నారు. మైదుకూరు వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు లింగన్న ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్ శెట్టిపల్లి రమేష్ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొని జాతీయ జెండాకు సెల్యూట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 15)

మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ (రక్షణ నిలయం),





పుల్లలచెరువు విద్యుత్ ఉపకేంద్రంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోనూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

కోటేశ్వరరావుకు ఉత్తమ సేవ ప్రశంసా పత్రం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 15)

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం ఒంగోల్ పోలీస్ పేరెడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వివిజి రాంజీ స్కీంలో భాగంగా సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదగా ఈసీ ఎస్ కోటేశ్వరరావు ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీవో సుధాకర్ టిఏలు ఆయన్ని అభినందించారు.

రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 15)

మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ రవిశంకర్ చేతుల మీదుగా జెండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వలన మనం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను వారీ త్యాగాలను నిరంతరం స్మరిస్తూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగిన స్వేచ్ఛ ,మానవత్వం అభివృద్ధి ఫలాలను పొందుతూ దేశంలో గర్వించదగ్గ స్థాయికి ఎదగాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

దర్శి చెంచయ్య రోడ్డుగా నామకరణం

త్యాగం చేసిన మహనీయుల పేర్లు చరిత్రలో నిలిచిపోవాలి

వారి సేవలను భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలి

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 15)

మన కనిగిరి నేల ముద్దుబిడ్డ, గదర్ వీరుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత దర్శి చెంచయ్య సేవలను స్మరించుకుంటూ భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంగా కనిగిరి పట్టణంలో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగింది. కనిగిరి పట్టణంలోని "మహా లక్ష్మమ్మ చెట్టు వీధి"ని ఇకపై "దర్శి చెంచయ్య రోడ్డు"గా నామకరణం చేయడం ద్వారా ఆ మహనీయుడి పేరు చిరస్థాయిగా నిలిచేలా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పట్టణంలోని అమన్ టీ స్టాల్ వద్ద "దర్శి చెంచయ్య రోడ్డు" శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడి పేరును ఒక రహదారికి పెట్టడం కేవలం నామకరణం కాదు. ఆయన త్యాగాలకు అందిస్తున్న గౌరవం అని అన్నారు. భావితరాలకు అందిస్తున్న స్ఫూర్తి అని అన్నారు. కనిగిరి గడ్డకు ఆయన అందించిన సేవలకు చెల్లిస్తున్న ఘన నివాళి అని, దర్శి చెంచయ్య దేశభక్తి, ధైర్యం, త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు.

పిఎస్ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు





(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఆగస్టు 15)

మద్దిపాడు మండల టీడీపీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ టీం పిఎస్ఆర్ చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మద్దిపాడు మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పిఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పోతినేని శ్రీనివాసరావు (పీఎస్ఆర్) కృతజ్ఞతలు తెలిపారు.



